సాక్షి

# యువతకు అవకాశాలు కల్పించడమే లక్ష్యం



బాక్స్ ఎన్ ఫ్రైట్ సంస్థ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

బంజారాహిల్స్: లాజిస్టిక్స్ రంగంలో వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తమ సంస్థ ముందుకు సాగుతున్నదని బాక్స్ ఎన్ ఫ్రైట్ సంస్థ చైర్మన్ నిమేష్ కొటేజా అన్నారు. జూబ్లీహిల్స్‌లోని దసపల్లా హోటల్‌లో జరిగిన సంస్థ ఉద్యోగుల సమావేశంలో ఆయన తెలంగాణ, ఏపీ జోనల్ హెడ్ వశిష్ట శాస్త్రి, జీఎం వెంకట్ నాయుడుతో కలిసి సంస్థ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ నిమేష్ మాట్లాడుతూ, లాజిస్టిక్స్ రంగంలో అపార అవకాశాలున్నాయని, ఈ రంగంలోకి రావాలనుకుంటున్న యువతను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ఏడాది క్రితం ప్రారంభమైన తమ సంస్థ అతి తక్కువ సమయంలో 250 మంది నిరుద్యోగులను అసోసియేట్లుగా నియమించుకొని కొనసాగుతోందన్నారు. మరో ఏడాదిలో 8 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామని నిమేష్ తెలిపారు.